క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ అంజయ్య, తదితరులు

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమని ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ కమ్మటిపాటి పరమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిర్రగూడూరులో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, అయోధ్య, ఉపసర్పంచ్ ముద్దరబోయిన సోమయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, కనకయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ



రాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చంద్రగిరి రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గురువారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, మాసాన్‌పల్లి సర్పంచ్ రాంరెడ్డి, గ్రామసర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్‌చైర్మన్ యాదలక్ష్మి ఉన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న హెచ్‌ఎం హర్షవర్ధన్‌రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నోట్‌పుస్తకాలు, బ్యాగులు, హార్లిక్స్, షూ, వాటర్‌బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంల్లో హెచ్‌ఎం కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైద్యుడు శశిధర్, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు. అదేవిధంగా తాళ్ల సింగారంలో గురువారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఈడీ డాక్టర్ ఐలేష్, పశువైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్, డాక్టర్ పృధ్వీరాజ్, రైతులు, తదితరులు ఉన్నారు. అదే విధంగా

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని పరిశీలిస్తున్న యాదయ్య

మోత్కూరు : కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. మండలంలోని దాచారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ హేమంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎన్‌ఎం కమూన్నీసా పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : ఎస్‌బీఐ, ఎల్‌ఐసీ సంస్థలతో పాటు ప్రభుత్వం రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వెంటనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాలను అదానీకి ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు కుక్కదూగు సోమయ్య, అంగడి నాగరాజు, అబేద్‌అలీ, కృష్ణ, సలావుద్దీన్, వెంకటేష్, ఉపేందర్, శ్రీనివాస్, బుర్హాన్, రాములు, సమీర్, తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా 'డబుల్ రోడ్డు' పనులు

- నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాని పనులు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



దూదివెంకటాపురం వద్ద అసంపూర్తిగా వదిలేయడంతో కంకర తేలిన డబుల్ రోడ్డు



రాజాపేట శివారులో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

రాజాపేట : మండలంలోని నెమిల క్రాసింగ్ నుంచి ఆలేరు మండలంలోని కొలనుపాక వరకు ఏర్పాటు చేసిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం నెమిల క్రాసింగ్ నుంచి వయా దూదివెంకటాపురం మీదుగా కొలనుపాక వరకు 9.4కిలోమీటర్ల మేర రూ. 3.5కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలకుపైగా అవుతున్నా నేటికి పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాని నిర్మించిన కొంత వరకు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో అక్కడక్కడ కుంగి దెబ్బతింటోంది. ఈ రోడ్డు పనుల్లో భాగంగా దూదివెంకటాపురం గ్రామం దుర్గమ్మ గుడి చెర్వు నుంచి నెమిల పాత క్రాసింగ్ వరకు సుమారు 2.5కిలోమీటర్ల మేర రైతులు తమ భూమి నష్టపోతున్నామని అభ్యంతరం చెప్పడంతో కాంట్రాక్టర్ అసంపూర్తిగా పనులు వదిలేశారు. అప్పటి నుంచి ప్రజాప్రతినిధులు కాని అధికారులు కాని పట్టించుకోకపోవడంతో రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలమయంగా మారింది.

అధ్వానంగా యాదగిరిగుట్ట రోడ్డు..

మండలంలోని సింగారం నుంచి వయా రాజాపేట మీదుగా యాదగిరిగుట్ట వరకు ఉన్న డబుల్‌రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకరతేలి గుంతలమయంగా మారింది. అలాగే ఈ రోడ్డుకు కూడా పునర్నిర్మాణం కోసం 28.5కిలోమీటర్ల మేర రూ.8.52 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అయినా కాంట్రాక్టర్ ఇప్పటి వరకు పనులు మాత్రం చేపట్టడంలో కాలయాపన చేస్తున్నారు. కాని పనులు మాత్రం చేపట్టడంలేదు. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే కాల్వపల్లి గ్రామంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిని తరచూ వచ్చివెళ్లే వాహనాలతో దుమ్ము దూళితో ప్రజలు ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు పలుమార్లు నిరసన వ్యక్తం చేశారు. అయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి



కొలనుపాక నుంచి నెమిల క్రాసింగ్ వరకు మూడు కిలోమీటర్ల మేర అసంపూర్తిగా వదిలేసిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలి. నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తరచూ వాహనాలు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు.

– వస్పరి ధనలక్ష్మి, దూదివెంకటాపురం సర్పంచ్

గుంతలరోడ్డుపై ప్రయాణం నరకంగా ఉంది



సింగారం నుంచి రాజాపేట మీదుగా యాదగిరిగుట్ట వరకు ఉన్న డబుల్ రోడ్డు పూర్తిగా కంకరతేలి గుంతలమయంగా మారింది. నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తుంది. దుమ్ముదూళితో గ్రామంలో ఉండలేకపోతున్నాము. అధికారులు స్పందించి రోడ్డు పనులు పునర్నిర్మాణం చేపట్టాలి.

– ఇంజ స్టీవెన్, కాల్వపల్లి

రెండు రోడ్ల పనులు త్వరలో చేపడతాం

యాదగిరిగుట్ట నుంచి సింగారం వరకు ఉన్న డబుల్ రోడ్డు నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్డుతో పాటు కొలనుపాక నుంచి నెమిల క్రాసింగ్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు త్వరలోనే ఒకేసారి చేపడుతారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము.

– భరత్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఏఈ

పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా

- ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు నిర్మిస్తున్న అండర్ డ్రెయినేజీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. త్వరలోనే పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ పచ్చల హేమలత, నాయకులు ఉన్నారు.

శ్రీబసవలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం



కల్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిశ్రీనివాస్ తదితరులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రథోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి ముక్తాపూర్ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అలాగే బుధవారం రాత్రి శ్రీ పార్వతీ, పరమేశ్వర కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ మైల పుల్లయ్య, నర్సమ్మ దంపతులు కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు దోరగల్ల బాలకృష్ణ, బద్దం రాములు, ఏనుగు వెంకట్‌రెడ్డి, జెమ్మిడి ముత్యంరెడ్డి, నారి సత్తయ్య, బొడ్డు లింగం, మల్లయ్య, లక్ష్మణ్, ప్రభాకర్, శివకుమార్, సుగుణమ్మ, నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

రాజాపేట : రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇందుకు శాశ్వత రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ కోరారు. గురువారం భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట రైతులు బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి



బీబీనగర్ : మాట్లాడుతున్న పోరెడ్డి కిశోర్‌రెడ్డి



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న శ్రీనివాస్

బీబీనగర్ : ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భట్టుగూడెంలో నిర్వహించిన ప్రజాగోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల వైఫల్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, కార్యవర్గ సభ్యులు దాసమోని వెంకటేష్, మండల అధ్యక్షుడు జంగారెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ రవికుమార్, విశ్వనాథ్, రాజునాయక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

ఆత్మకూరు(ఎం) : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని రాయిపల్లిలో జరిగిన ప్రజా గోస -బీజేపీ భరోసా కార్యక్రమం కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

బొమ్మలరామారం : మండలంలోని లక్ష్మీతండా గ్రామసమీపంలోని ఇటుక బట్టీలో ఇటీవల విద్యుదాఘాతంతో ఒడిశా కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన కవరేజ్‌కు వెళ్లిన పలువురు జర్నలిస్టులను ఇటుక బట్టీల యజమానులు అనుచిత వ్యాఖ్యలు చేశారని జర్నలిస్టు నాయకులు వాపోయారు. దీంతో వారిపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు, ఎస్‌ఐకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు భూపాల్, శ్రీహరి, బాలకృష్ణ, వెంకటనర్సింహారెడ్డి, కరుణాకర్, నాయకులు మైలారం జంగయ్య, సీపీఎం మండల కార్యదర్శి శ్రీశైలం, బాలకృష్ణ, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ విజయలక్ష్మి



రామన్నపేట : స్నేహిత కార్యక్రమంలో మాట్లాడుతున్న పి.మంజుల

రామన్నపేట : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని స్నేహిత కార్యక్రమ టీం లీడర్ పి.మంజుల సూచించారు. గురువారం మండలంలోని ఇంద్రపాలనగరం ప్రాథమిక పాఠశాలలో రెండో విడత స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ శృతి, కౌన్సిలర్ గీత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మంచి, చెడులపై అవగాహన కలిగిఉండాలి

బీబీనగర్ : బాలికలు చిన్నవయస్సు నుంచే సమాజంలోని మంచి, చెడులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి అన్నారు. స్నేహిత ఫేజ్-2లో ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని గూడూరు, బీబీనగర్, కొండమడుగు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుమతి, స్నేహిత ప్రోగ్రాం టీం సభ్యులు షాహేదాబేగం, మనోహర తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బాలికలు ఆత్మరక్షణపై అవగాహన తప్పనిసరిగా కలిగిఉండాలని ఎంపీడీఓ సరిత అన్నారు. మండలంలోని గోవింద్‌తండా ప్రైమరీ స్కూల్‌ల్లో గురువారం విద్యార్థులకు నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పావని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కరుణ, ఏఈఓ మౌనిక, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

స్నేహిత కార్యక్రమంపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్నేహిత ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆత్మరక్షణ చర్యలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా 100, లేదా 1098 పోలీసుల టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పద్మ, విజయలక్ష్మి, జ్యోతి, శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఏఈఓ శ్వేత, అంగన్‌వాడీ టీచర్లు పారిజాత, సునీత, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరిత

మహిళా ఆరోగ్యంపై అవగాహన

మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో గురువారం షార్ప్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 45 సంవత్సరాలు దాటిన మహిళల్లో మోనోపాజ్ వల్ల వచ్చే మానసిక, శారీరక సమస్యలను ఎలా అధిగమించాలో వివరించారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం



వలిగొండ : తహసీల్దార్ గణేశ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



మోత్కూరు : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్మిక హక్కులను కాలరాస్తు, ప్రజల జీవితాలను కకావికలం చేస్తుందన్నారు. నియోజకవర్గ ఆసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, నాయకులు మోరిగాడి చంద్రశేఖర్, సూదగాని సత్యరాజయ్య, తులసయ్య, లక్ష్మీనారాయణ, మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు ప్రతిఘటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించి మాట్లాడారు. కేంద్రం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలం అయ్యిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, రంగపురం లక్ష్మయ్య, యాదయ్య, పున్నమ్మ, రాములు, నర్సమ్మ, యాదయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఎన్‌ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, తలారి మాతయ్య, పెంటయ్య, నాగరాజు, గోపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, మోదీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, మెరుగు వెంకటేశం, కల్కూరి రామచందర్, వెంకట్ రెడ్డి, నర్సింహ, బాలరాజు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం అధోగతి

రామన్నపేట : మోదీ ఎనిమిదేళ్ల పాలనలో దేశం అధోగతి పాలవుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, కందుల హన్మంత్, గన్నెబోయిన విజయ్‌భాస్కర్, బావండ్లపల్లి సత్యం, అప్పం సురేందర్, భిక్షంరెడ్డి, వెంకటేశ్వర్లు, బాషయ్య, ప్రతాప్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాకార్మిక, ఉద్యోగ, విద్యార్థి రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, కృష్ణ, అంజయ్య, చంద్రయ్య, నర్సింహ, గంగయ్య, కరుణాకర్, సైదులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



చౌటుప్పల్ : పంతంగిలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.సంధ్యారాణి, ఎస్‌ఎంసీ చైర్మన్ కుక్కలి మహేశ్, ఉపాధ్యాయులు కె.రవికాంత్, ఉషారాణి, సంగీతలక్ష్మి, కస్తూరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పంతంగి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జానకి, సంధ్యారాణి, గీతారాణి, స్వప్న, దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

25న ఉద్యోగ ఇంటర్వ్యూలు

భువనగిరి : జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సాహితి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధృవంతి సోల్యూషన్స్, శివశివానీ ఐటీఐ తుర్కపల్లి ఆధ్వర్యంలో టెలీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 90, ఏటీఓ ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ పోస్టులు 4, ఆఫీస్ అసిస్టెంట్ ఒక పోస్టుల భర్తీ కోసం ఉదయం 11గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. అర్హత, అసక్తి గల నిరుద్యోగులు తమ బయోడేటాతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్లు జీరాక్స్ కాఫీలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

డీసీపీని సన్మానించిన నాయకులు

భువనగిరి : జిల్లా నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ చంద్రను గురువారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారిలో నాయకులు శ్రీకాంత్, వెంకటేష్, బాలాజీనాయక్, సంతోష్‌నాయక్, దత్తు, సాయియాదవ్ ఉన్నారు.

వాహనాల తనిఖీ

వలిగొండ : మండల కేంద్రంలో గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా సరైన పత్రాలు లేని 2గూడ్స్ వాహనాలు, 2 ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి సురేందర్‌రెడ్డి తెలిపారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

భువనగిరి : పట్టణ పరిధిలోని రాయగిరిలో గల సహృదయ వృద్ధాశ్రమంలో సంత్ గాడ్గే బాబా జయంతిని పురస్కరించుకుని గురువారం మై ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్యాంగౌడ్, విజయ్‌కుమార్, నవీన్‌కుమార్, రమేష్ ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి స్థానిక నేచర్ యూత్ సభ్యులు గురువారం రూ.10వేలు విరాళం హెచ్‌ఎం సత్యానారాయణరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో వనం జనార్దన్, పృథ్వీ, నరేశ్ పాల్గొన్నారు.

బొడ్రాయి నిర్మాణానికి శంకుస్థాపన

వలిగొండ : మండలంలోని కెర్చిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బొడ్రాయి నిర్మాణానికి గురువారం స్థానిక సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కందడి ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నాగరాజు, వెంకటేశం, జంగయ్య, సుదర్శన్ రెడ్డి, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై ఎమ్మెల్యే అనుచరులు చేసిన దాడిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, అంజయ్య, శ్రీను, సమీర్, నర్సింహ, రవి తదితరులున్నారు.

కుక్కల బెడదను నివారించాలి

గుండాల : వీధి కుక్కల బెడదను నివారించాలని గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన గొర్రెలకాపరులు బండారు స్వామి, బొంగు నర్సింహ గొర్రెల మందలపై వీధి కుక్కలు దాడి చేసి 5గొర్రెలతో పాటు 8గొర్రె పిల్లలను చంపినట్లు తెలిపారు. వెంట రాములు, స్వామి ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ గుత్త ఉమాదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంతో పాటు చిన్నారులుకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ రాములు, సర్పంచ్ మన్నే పుష్పలత, ప్రేంచందర్‌రెడ్డి తదితరులున్నారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

రామన్నపేట : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. గురువారం మాణిక్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని మునిపంపుల, దుబ్బాక, రామన్నపేట బాలిక ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పూర్వ జిల్లా కార్యదర్శి మట్టారెడ్డి, సిలువేరు అనిల్‌కుమార్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గంగనబోయిన ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబానికి గ్రామంలోని లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రూ.65,800 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పిసాటి జంగారెడ్డి, లింగస్వామి, కృష్ణ, సోమయ్య, రాజు, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.